క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



ఎల్లారెడ్డి: పట్టణంలోని 2వ వార్డులో సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం కాంగ్రెస్ నాయకులు అందించారు. 2వ వార్డుకు చెందిన వడ్ల వీరమణి అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోగా దానికి సంబంధించిన బిల్లులతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవడంతో బాధితురాలికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షు వినోద్‌గౌడ్, కాంగ్రెస్ నేతలు విద్యాసాగర్ చెక్కును అందించారు.

అంగన్‌వాడి కేంద్రం తనిఖీ



బాన్సువాడ రూరల్(బాన్సువాడ): దేశాయిపేట్‌లోని అంగన్‌వాడి కేంద్రాన్ని సోమవారం బాన్సువాడ ఎంపీడీవో బషీరుద్దీన్ తనిఖీ చేశారు. రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి అంగన్‌వాడి టీచర్‌కు తగు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీవో సత్యనారయణరెడ్డి ఉన్నారు.

బస్టాండ్‌లో బెంచీల ఏర్పాటు



భిక్కనూరు: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్‌టీఏ జిల్లా ప్రతినిధి గంగ్గ రవీందర్ నాలుగు బెంచీలను సోమవారం ఏర్పాటు చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని ఆర్టీసీ బస్సులు బస్టాండ్‌లోకి వచ్చేలా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరింపజేశానన్నారు. త్వరలోనే ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి బస్టాండ్‌లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానన్నారు.

టీఎన్‌జీవో సభ్యత్వ నమోదు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డిలో టీఎన్‌జీవో నాయకులు సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని టీఎన్‌జీవో తాలూకా అధ్యక్షుడు మహిపాల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో నాయకులు శరణ్, వసంతలక్ష్మి, స్వాతి, అరుణ్ తదితరులున్నారు. అలాగే ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మశ్రీకాంత్‌ను టీఎన్‌జీవో నాయకులు సోమవారం సన్మానించారు. టీఎస్‌జీవో నాయకులు, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు తదితరులున్నారు.

హైమాస్ట్ లైట్ల పరిశీలన



ఎల్లారెడ్డి: పట్టణంలోని హైమాస్ట్ లైట్లను మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్ సోమవారం పరిశీలించారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా, మున్సిపల్ ఆఫీస్, గాంధీచౌక్, పోలీస్‌స్టేషన్, పెద్ద మసీదు, డైలీ మార్కెట్ ప్రాంతాలలో పని చేయని హైమాస్ట్ లైట్లను పరిశీలించి సత్వరం వాటికి మరమ్మతులు చేయించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజుకు సూచించారు. నాయకులు నునుగొండ శ్రీనివాస్, విద్యాసాగర్, తిరుపతి, పోచయ్య తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మండలంలోని పలు గ్రామాలలో బాధిత కుటుంబాలను మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ సోమవారం పరామర్శించారు. పలువురికి ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ నేతలు సామెల్, జీవన్, లక్ష్మయ్య తదితరులున్నారు.

కన్నాపూర్ వీడీసీ ఎన్నిక

రామారెడ్డి: కన్నాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీని గ్రామస్తులందరూ సమావేశమై సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భరత్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా లింగం, కోశాధికారిగా యాదగిరి, కార్యదర్శిగా శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా రవీందర్‌రావు, అంజల్ రెడ్డి, బోయలింగం, చిన్నంశెట్టి లింగం, లక్ష్మీనారాయణ, మధు, అశోక్, ప్రసాద్, సాకలి లింగంలను ఎన్నుకున్నారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా వీడీసీ పని చేస్తుందని తెలిపారు.



బాన్సువాడ మాతా శిశు సంరక్షణ ఆస్పత్రిలో ..



మల్లాపూర్‌లో ..



సుల్తాన్‌పేట్‌లో..

రామ రామ రామ ఉయ్యాలో..

రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో.. రామ రామ నంది ఉయ్యాలో..రాగ మెత్తరాదు ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలతో సోమవారం గ్రామాలు, పట్టణాల్లో సందడి నెలకొంది. అందమైన పూలతో బతుకమ్మలను తయారుచేసి ప్రధాన కూడళ్లలో ఉంచి మహిళలు ఆడి పాడారు. అనంతరం స్థానికంగా ఉన్న చెరువులు, కుంటలలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



పెద్ద తడ్గూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మద్నూర్: బతుకమ్మతో చిన్నారి



లింగంపేటలో..



తాడ్వాయి మండలం ఎర్రాపహాడ్‌లో ..



ఖద్గాంలో ..



గర్గుల్‌లో..

సిద్దరామేశ్వరాలయంలో పూజలు

భిక్కనూరు: దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు సిద్దరామేశ్వరాలయంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి–శ్యామల దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సిద్దరామేశ్వర స్వామి కృపతోనే తనకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి వచ్చిందన్నారు. ఆలయాన్ని అభివృద్ధి చేసి స్వామివారికి తన భక్తిని చాటుకుంటానన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చంద్రకాంత్‌రెడ్డి దంపతులను సన్మానించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు లింబాద్రి, అంజయ్య, అంకం రాజు, చీకోటి నాగభూషణం, బల్యాల సుదర్శన్, ఈవో శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లురి సిద్దరాములు పాల్గొన్నారు.



ఆలయంలో మద్ది చంద్రకాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు

కార్మికులను క్రమబద్ధీకరించాలి



కామారెడ్డి టౌన్: తమ డిమాండ్‌లను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకటిగౌడ్ మాట్లాడుతూ.. కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని, జీవో–51ను సవరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు బాలనర్సు, నేతలు రాజన్న, మల్లేష్, గోవింద్, రాజారాం, సాయిలు, కిషన్, బాలనర్సు, రవి, రాజారాం, సాయిలు ఉన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం



రామారెడ్డి: మండల కేంద్రంలో ఆజాద్ హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక ఎస్సై నరేష్ సోమవారం ప్రారంభించారు. నేటి నుంచి నాలుగు రోజుల పాటు ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లుగా సంఘం అధ్యక్షుడు గురిజకుంట స్వామి తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.5 వేలు నగదును అందజేయన్నారు. 1986లో స్థాపించిన సంఘం చాలా రోజుల తర్వాత క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. క్రికెట్‌ను వీక్షించేందుకు సెలవులు ఉండడంతో మైదానానికి క్రీడా ప్రేమికులు తరలి వచ్చారు. సంఘం ఉపాధ్యక్షుడు బండకింది రమేష్, సాగర్ గౌడ్, కోశాధికారి డిష్ రవి పాల్గొన్నారు.

అసదుద్దీన్ ఒవైసీ ఆరోపణలు అవాస్తవం



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని జీవదాన్ స్కూల్ యజమాన్యం వద్ద డబ్బులు తీసుకున్నానని ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ తనపై చేసిన ఆరోపణలు అవాస్తమని, దమ్ముంటే చర్చకు రావాలని జిల్లా కేంద్రానికి చెందిన న్యాయవాది మక్సూద్ అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడారు. గత నెల జీవదాన్ స్కూల్‌లో ఆరేళ్ల చిన్నారిపై జరిగిన ఘటన, ఆందోళన జరిగిన సమయంలో తాను ఢిల్లీలో ఉన్నానని తెలిపారు. ఆ రోజు ఓ వర్గానికి చెందిన వారిని ధర్నాలు చేయవద్దని చెప్పినందుకు, అలాగే ఎంఐఎం నేతలను కాంగ్రెస్‌లో చేర్పించినందుకు, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ప్రచారం చేసినందుకు తనపై కక్ష కట్టి ఇలాంటి అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను డబ్బులు తీసుకున్నట్లు నిరూపించకుంటే ఒవైసీపై పరువునష్టం దావా వేస్తానని చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): జలాల్‌పూర్‌లో మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ విమల కుటుంబాలను సోమవారం మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సిద్దయ్య, మాజీ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు దుర్గారెడ్డి ఉన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



సదాశివనగర్/భిక్కనూరు/దోమకొండ : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన మద్ది చంద్రకాంత్ రెడ్డిని సదాశివనగర్, భిక్కనూరు, దోమకొండకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. జ్ఞాపికలు అందజేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.

అద్దె బకాయిలు చెల్లించి సహకరించాలి

భిక్కనూరు: మండల కేంద్రంలోని జీపీ షాపింగ్ కాంప్లెక్స్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని భిక్కనూరు ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి కోరారు. సోమవారం భిక్కనూరు జీపీలో షాపింగ్ కాంప్లెక్స్ కిరాయిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరాయిదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావించారు. అద్దె విషయమై పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు చెప్పామని, షాపింగ్ కాంప్లెక్స్‌లో నాలుగేళ్లకే స్లాబ్ దెబ్బతిందని, మురికికాలువలు లేవని, నీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు సౌకర్యాలు కల్పించి అగ్రిమెంట్ చేసిన వెంటనే తాము అద్దె బకాయిలను వెంటనే చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారింపజేస్తానని ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఈవో మహేష్‌గౌడ్, క్లర్కులు సిద్ధరాములు, భూషణం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి

బీజేపీతోనే బీసీలకు రాజ్యాధికారం

- బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్

కామారెడ్డి టౌన్: బీజేపీతోనే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని ఆ పార్టీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్త బస్టాండ్ ప్రాంతంలో సభ్యత్వ నమోదు చేయించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. బీసీని ప్రధానిగా చేసిన ఘనత బీజేపీకి దక్కిందన్నారు. రాష్ట్రంలోని బీసీలు అందరూ బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ ఒక్కరు బీజేపీ సభ్యత్వం తీసుకుని అవినీతి రహిత సమాజాన్ని తీర్చిదిద్దేందుకు పాటుపడాలని కోరారు. బీజేపీ రాష్ట్ర నాయకులు రంజిత్ మోహన్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు భరత్, కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.



సభ్యత్వం నమోదు చేయిస్తున్న ఆనంద్‌గౌడ్

కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు



ఎల్లారెడ్డిలో దుర్గామాతకు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సురేందర్



ఎల్లారెడ్డిరూరల్: మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్



బాన్సువాడ సరస్వతి ఆలయంలో.. డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, శంభూరెడ్డి

దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా మండపాల్లో అమ్మవారిని ప్రత్యేక రూపాల్లో అలంకరించారు. బాన్సువాడలో లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. రాత్రి సమయంలో మండపాల వద్ద మహిళలు దాండియా ఆడుతూ సందడి చేశారు. పలుచోట్ల అన్నదానాలు నిర్వహించారు. ఎల్లారెడ్డిలో పలు మండపాలను మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఎల్లారెడ్డిలో సీతారాముల కల్యాణం



బ్రహ్మాజీవాడిలో హోమంలో పాల్గొన్న జంటలు



కిచ్చన్నపేటలో వేంకటేశ్వరుడి కల్యాణం



ఉత్నూర్‌లో కుంకుమ పూజలు



పాల్వంచపేటలో దుర్గామాతకు పూజలు



బాన్సువాడలో..



మద్నూర్‌లో దాండియా ఆడుతున్న మార్వాడీలు



శ్రీ కైలాస కోటేశ్వర ఆలయంలో..



పెద్దకొడప్‌గల్‌లో..

సంక్షిప్తం

రంగ్ తాలి దాండియా నైట్‌ను అడ్డుకుంటాం

కామారెడ్డి అర్బన్: పట్టణంలో రంగ్ తాలి దాండియా నైట్ పేరుతో నిర్వహించే కార్యక్రమాన్ని అడ్డుకుంటామని విశ్వ హిందూ పరిషత్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో హెచ్చరించింది. దుర్గామాత మండపాల వద్ద దాండియా ఆటలు హిందూ మతానికి సంబంధించినవని, రంగు తాలి దండియా నైట్ పేరుతో అన్య మతస్తులను ఆహ్వానించి కార్యక్రమం చేయడం, రుసుం పేరిట డబ్బులు వసూలు చేయడం సరైందని కాదని వీహెచ్‌పీ స్పష్టం చేసింది. ఈ విషయమై పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు, నిర్వాహకులు కార్యక్రమాన్ని రద్దు చేసుకుని సహకరించాలని వీహెచ్‌పీ కోరింది.

లడ్డూ పులిహోర తయారీ దుకాణం వేలం

మాచారెడ్డి: చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సంబంధించి లడ్డూ పులిహోర ప్రసాదాలు తయారుచేసి అమ్మడం కోసం సోమవారం ఆలయ ప్రాంగణంలో దేవాదాయ పరిశీలకుడు సుమన్, ఈవో శ్రీధర్ ఆధ్వర్యంలో వేలం వేశారు. వేలంపాటలో 8 మంది వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు. వేలం పాటలో చుక్కాపూర్ గ్రామానికి చెందిన వి.నర్సింగరావు రూ.17 లక్షల ఇరవై ఒక్క వేలకు లడ్డు, పులిహోర ప్రసాదాల దుకాణం దక్కించుకున్నాడు. ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు సంతోష్ కుమార్, సురేందర్, లక్ష్మణ్, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాల అందజేత



బీబీపేట: ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలను అన్ని గ్రామ పంచాయతీలకు అందజేయాలని సూచించడంతో సోమవారం ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్ ఆయా గ్రామాల కార్యదర్శులకు పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీలో ఫొటోలను కచ్చితంగా ఉంచాలని కార్యదర్శులకు సూచించారు. ఎంపీవో కృష్ణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

నాగారంలో సర్వే పూర్తి

బాన్సువాడరూరల్(బాన్సువాడ): ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపడుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే బాన్సువాడ మండలంలోని నాగారం గ్రామంలో పూర్తయింది. గతంలో గ్రామంలో 168 కార్డులు ఉండగా, ప్రస్తుతం కొత్తగా 64 కార్డులు నమోదయ్యాయని కార్యదర్శి నవీన్ తెలిపారు. డిజిటల్ కార్డుల సర్వేను మండల అధికారుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేశామన్నారు. త్వరలో గ్రామానికి 234 ఫ్యామిలీ హెల్త్ డిజిటల్ కార్డులు మంజూరవుతాయన్నారు.

బుద్ధ విగ్రహం ఏర్పాటుకు తహసీల్దార్ విరాళం



మద్నూర్(జుక్కల్): నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల తహసీల్దార్ గంగాధర్ కాంబ్లే (సొంతూరు మద్నూరు) బుద్ధ విగ్రహం ఏర్పాటుకు తనవంతు సహాయంగా రూ.65 వేల నగదు అందించారు. మండల కేంద్రంలో సోమవారం ఈ విరాళాన్ని తథగత్ బుద్ధ విహార్ కమిటీ సభ్యులకు తహసీల్దార్ అందించినట్లు మద్నూర్ మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్ తెలిపారు. కమిటీ సభ్యులు పవన్, మనోజ్ కుమార్, దత్తు మహరాజ్, వనంజ్, సుభాష్, నర్సింగ్ తదితరులున్నారు.